సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 04, జూలై 2024 పేజీలు - 8




# సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వొద్దు

## సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో రైతుల అభిప్రాయం

పి.ఏ.పల్లి, మేజర్‌న్యూస్ : సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వకూడదని, అర్హులైన రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని పలువురు రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు తేరా మణిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా పై జరిగిన ప్రత్యేక మహజనసభ సమావేశానికి డిఆర్‌ఏవో గోలి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ని ఎకరాల వరకు రైతుబంధు వర్తింపజేయాలన్న విషయం పై ఆయన రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. కొంత మంది రైతులు 10 ఎకరాల వరకు ఇవ్వాలని, మరికొంత మంది 20 ఎకరాలు, ఇంకొందరు భూమి ఉన్న రైతులందరికీ రైతుబంధు పథకం ఇవ్వాలని భిన్న అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఎక్కువ భూములు ఉన్నవారికి, సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వవద్దని, అర్హులైన రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి మూకుమ్మడిగా 13 మంది డైరెక్టర్‌గాను వైస్ చైర్మన్‌తో సహా 12 మంది డైరెక్టర్‌లు గైర్హాజర్ అయ్యారు. ఒక్క చైర్మన్ మాత్రమే హాజరయ్యారు. సీఈవో, చైర్మన్ ఏక పక్ష నిర్ణయాలే గైర్హాజర్‌కు కారణం అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ అయూబ్, ఏవో పాండు, సీఈవో వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు పటిష్ట భద్రత

## సైబర్ నేరాల పై అవగాహన





సూర్యాపేట క్రైం, మేజర్‌న్యూస్ : చివ్వేంల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని పట్టణ సిఐ రాజశేఖర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ సుంకరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. పట్టణ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొద్దు అని అన్నారు. సైబర్ సెక్యూరిటీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్‌గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది పట్టణ ఎస్ఐ మహేంద్ర నాథ్, సైబర్ సెక్యూరిటీ ఎస్సైలు రాజశేఖర్,అశోక్ మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం.సైదులు, కానిస్టేబుల్ సైదులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ, చారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అదనపు తరగతి గదిని ప్రారంభించిన జెడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి





బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని జమిలాపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 12 లక్షల వ్యాయంతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదిని బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డిలో కలిసి ప్రారంభించారు.అదేవిధంగా నెమురగోముల గ్రామంలో బిసి కమ్యూనిటీ భవన నిర్మాణ మిగులు పనుల కొరకు జెడ్పి 12వ ఆర్థిక సంఘం నిధులు 5లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు పెంచాలి



- ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను పంపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ ఆస్పత్రులలో పనిచేస్తే డాక్టర్ పై చర్యతో పాటు, సంబంధిత ఆసుపత్రులపై సైతం చర్యలు తప్పవు.
- అవసరమైతే అలాంటి ప్రైవేట్ ఆస్పత్రులను సీజ్ చేస్తాం - జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు వీలైనన్ని మరిన్ని మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆసుపత్రి వైద్యులతో కోరారు. బుధవారం ఆయన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వివిధ విభాగాల అధిపతులతో ఆసుపత్రి పని తీరుపై సమీక్షించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలను పెంచాలని, అన్ని రకాల రోగులను ఆరోగ్యశ్రీ కింద చూడాలని, ఏ ఒక్క విభాగం నుండి రోగిని చూడలేదన్నమాట రాకుండా సేవలందించాలని అన్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వచ్చిన రోగులను ప్రైవేటు ఆసుపత్రిలో చూసినట్లుగానే చికిత్స అందించాలని, ఆస్పత్రి ప్రవేశంలోనే వారికి అవసరమైన సహాయం చేసేందుకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను ఇద్దరు మనుషులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎట్టి పరిస్థితులలో ప్రైవేట్ ఆసుపత్రికి పంపించకూడదని, ఒకవేళ అలా పంపించినట్లయితే సంబంధిత డాక్టర్, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ పై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రుల నుండి రోగం బాగా ముదిరిన తర్వాత చివరి క్షణాలలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా ఎవరైనా పంపించినట్లయితే సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై సైతం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ఏదైనా ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లయితే ఆ డాక్టర్ పై చర్య తీసుకోవడమే కాకుండా, సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అలాంటి ఆస్పత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లను

మిగతా 2లో

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 18,82,227.

### రాజ్‌గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని

# 1,116 కొబ్బరికాయల సమర్పణ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణ వైకుంఠ ద్వారం వద్ద బుధవారం రోజు 1,116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న కోమటిరెడ్డి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి వస్తే పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల వారికి, మరింత న్యాయం చేకూరుతుందని, క్యాబినెట్లో అడుగుపెడితే, మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు, సతీష్ నాయక్,వడ్లోజు వెంకటేష్, అనిల్, విక్రమ్, ఈశ్వర్, శ్రీకాంత్,రాజ, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో బుధవారం కురుమ సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం మర్రిగూడెం గ్రామంలో పాఠశాల అదనపు భవనాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత మహబుబ్ పేట గ్రామంలో సిసి రోడ్డు



పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని

# కేదార్ నాథ్, బద్రీనాథ్‌లో ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని కేదార్ నాథ్, బద్రినాథ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమాని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన చీర నరేష్ అనే యువకుడు బద్రినాథ్ ఆలయాన్ని దర్శించుకుని ఆలేరు నియోజకవర్గ ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రిపదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడకి వెళ్లి ఫ్లెక్సీ చూపిస్తూ పేదల నాయకుడు బీర్ల ఐలయ్యకు మంత్రి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ధరణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### – కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః ధరణి ధరఖాస్తులను పెండింగ్ లేకుండ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే రెవిన్యూ అధికారులను ఆదేశించారు.బుదవారం ఆలేరు తహసీల్దార్ కార్యలయంలను సందర్శించి ధరణి పెండింగ్ ధరఖాస్తులను ,ధరణి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు.ఈ కార్యక్రమములో ఎంఆర్ఓ పి.శ్రీనివాస్‌రెడ్డి,రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

నియమించుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని, వీలైతే ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డిసిహెచ్ఎస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిలతో సంప్రదించి నియమించుకోవాలని చెప్పారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అటెండెన్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలని, వీలైనంతవరకు ప్రజలకు మంచి సేవలు అందించేందుకు చూడాలని చెప్పారు. ఆస్పత్రిలో ఉన్న సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్లాలన్నారు.ఆయా విభాగాలలో పని ఒత్తిడిని బట్టి సిబ్బందిని సర్దుబాటు చేయాలని, అందరూ టీం వర్క్ గా పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలు పొందేందుకు ప్రజలు ఆధార్ కార్డుతో పాటు, తెల్ల రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఒకవేళ హెల్త్ కార్డు ఉన్నట్లయితే హెల్త్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, పై కార్డులలో రోగి పేరు తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. ఆయా విభాగాల వారీగా అధిపతులతో పనితీరును, సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సమస్యలన్నిటిని దశలవారీగా పరిష్కరిస్తామని, అందుబాటులో ఉన్న వనరులతో పనితీరు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు నిత్యానంద్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి, ప్రభుత్వ ప్రధానాస్పత్రి విభాగాల అధిపతులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రైతుల అభిప్రాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

### జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ అన్నారు. రైతు భరోసా పథకంపై అభిప్రాయాలు తెలుసుకునేందుకు పీఏసీఎస్ ప్రత్యేక సర్వ సభ్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రావు, గుజ్జ బాబు, పార్వతి, శెట్టి శ్రీనివాసరావు, చంద్రమౌళి, కమతం వెంకటయ్య, పుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీటీసీలకు ఘనంగా వీడ్కోలు సన్మానం

### ఎంపీపీ రాణి, వైస్ ఎంపీపీ గురవమ్మ, జడ్పీటీసీ కృష్ణకుమారి





కోదాడ, మేజర్‌న్యూస్ : ఎంపీపీ రాణి, వైస్ ఎంపీపీ గురవమ్మ, జడ్పీటీసీ కృష్ణ కుమారి, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే వి చందర్ రావు, మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, ఎం పాండురంగారావు, వంగవీటి రామారావు, అల్తాఫ్ హుస్సేన్, వరప్రసాద్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ రామచంద్రరావు, ఎంపీటీసీలు శంకరశెట్టి కోటేశ్వరరావు, సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, క్రాంతి కుమార్, శ్రీలత, సౌజన్య, సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, రవి నాయక్, కిరణ్ పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన గాజుల అనిత జూన్ 29 ఉదయం 10 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయిందని చుట్టుపక్కల వారికి బంధువులకు సమాచారం అందించినా ఫలితం లేకపోవడంతో ఐదు రోజుల గడిచిన ఎలాంటి ఆచూకీ తెలియకపోవడంతో ఆమె భర్త గాజుల ఉపేందర్ బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జూకూరు సైదులు తెలిపారు.

# బీజేపీలో చేరికలు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు వేలంగి రాజు సమక్షంలో చీదెళ్ల వెంకట సతీష్, ముక్క శ్రీనివాస్ గౌడ్‌లు బీజేపీలో చేరారు. వారికి కమలం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, ఓరుగంటి కిట్టు, పురుషోత్తం, చిలుకూరి శ్రీను, జల్లా జనార్ధన్ రావు, మునగాల శ్రీను, వంగాల పిచ్చయ్య, రవి కుమార్ పాల్గొన్నారు.

# మునిసిపల్ ఆఫీస్‌లో కందుల కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : మునిసిపల్ ఆఫీస్‌లో, పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి నివాసంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు గందం యాదగిరి, షాబుద్దీన్, షఫీ, సూర్యనారాయణ, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, నిరంజన్, రమేష్, కె సుబ్బారావు, ఖాజా మొయినుద్దీన్, మదార్, పంది తిరపయ్య, ఎస్సై యాదగిరి, ఉద్యోగులు, పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, కేకేఆర్ యువసేన నాయకులు వెంకటేశ్వర్లు, సలీం, పవన్, ప్రేమ్, సైదా, నాగరాజు, ముఖేష్ పాల్గొన్నారు. విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు.





# యర్రవరం సొసైటీలో రైతుల సమావేశం

## జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు




కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రైతు భరోసా పథకంపై యర్రవరం సొసైటీలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు అడిగాలు తెలుసు కున్నారు. జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ సొసైటీలోని లాకర్‌ను పరిశీలించారు. పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, ఇందిర, డైరెక్టర్లు శ్రీను, మంగమ్మ, రవి, రాజు, సైదా, మధు, రైతులు సత్యం, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, చిన వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, పాపిరెడ్డి, భాస్కర్, సీఈఓ హుస్సేన్ పాల్గొన్నారు.

# కాపుగల్లు సొసైటీలో రైతుల సమావేశం





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : రైతు భరోసా పథకంపై యర్రవరం సొసైటీలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు అడిగాలు తెలుసుకున్నారు. జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ పాల్గొని రైతుల అభిప్రాయాలు సేకరించారు. సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిర, రజిని, ఆనంద్, మహేష్, నల్లూరి రమేష్, వీరయ్య, రోశయ్య, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, సులోచన, అచ్చమ్మ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెవరెండ్ వి ఏసయ్య, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు వి జానకి ఏసయ్య, పాస్టర్ లూకా కుమార్, పంది తిరపతయ్య, శ్రీనివాస గౌడ్, ప్రభుదాస్, డేవిడ్ రాజు, అబ్రహం, పౌల్ చారి, వినోద్, విజయానంద్ పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలి

## ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ, స్వరాజ్యలక్ష్మి



కోదాడ, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలని ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ, స్వరాజ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ చీఫ్ ఖర్గే, రాహుల్, సోనియా గాంధీలకు వేర్వేరుగా ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సేవ చేయడంలో ముందుండి, ప్రజల కోసం తపన పడే ఎమ్మెల్యే పద్మావతికి మంత్రి పదవి ఇస్తే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. అధిష్టానం ఆలోచించి సానుకూలంగా స్పందించాలని విన్నవించారు.

# ఘనంగా చకిలం శ్రీనివాసరావు వర్ధంతి వేడుకలు భువనగిరిలో



భువనగిరి మేజర్‌న్యూస్ః సర్దార్ చకిలం శ్రీనివాసరావు వర్దంతి సందర్బంగా భువనగిరి పట్టణంలో బ్రాహ్మణ సేవా సమితి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భువనగిరి పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలోని కమ్యూనిటి హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముక్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు పాల్గొని మాటలాడుతు అయన చేసిన సేవలు గుర్తిచేసినారు. అందుకు అయనకు గుర్తుగా భువనగిరి పట్టణంలో ఏదైన ఒకచోట అయన విగ్రహన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆకవరం రమేష్ అధ్యక్షవహించగా దానం రామేశ్వరరావు వందన సమర్పన చేసారు. ఈ కార్యక్రమములో డా॥అక్షంతల కృష్ణమూర్తి,బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పాలం రామాకృష్ణరావు ,బాలేశ్వర్,యాదగిరి, శేఖర్, మధుసూధన్‌రెడ్డి, పాండు తదితరులు పాల్గోన్నారు.

# పల్లెర్ల గ్రామములో అభివృద్ధి పనులను ప్రారంబించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని పల్లెర్ల గ్రామములో ఎస్‌డిఎఫ్ నిధులు 5లక్షలను రజక కమ్యూనిటి హల్ కు శంకుస్దాపన చేసారు. అదే విధంగా సంఘ బంద భవనంనకు 5లక్షలు కేటాయించి శంకుస్దాపన చేసారు. ఈ కార్యక్రమమును జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదగా జరిగినది. ఈ కార్యక్రమములో జెడ్‌పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,స్దానిక ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.



# నేడు విద్యా సంస్థలు బంద్ విజయవంతం చేయండి

## - డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం దేశ వ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని పేపర్ లీకులు, పరీక్ష రద్దు ద్వారా దేశ ప్రతిష్టను దిగజార్చారని అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ ఫీజుల దందాను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

**చింతపల్లి :** విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని విద్యార్థి సంఘం




నాయకులు అన్నారు. చింతపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ .శంశోద్దీన్ మాట్లాడుతూ నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనుక తీసుకోవాలని, టిఐఎస్ఎస్ ముంబై, ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అంచివేత చర్యలను ఆపాలని, పాఠశాలల మూసివేతను ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ కేజీ టు పీజీ విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని కోరారు,ఈ నెల 4న జరిగే విద్యాసంస్థల బంద్ లో విద్యార్థులు తల్లిదండ్రులు మేధావులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వలవోజు శివ, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు యండీ జావీద్, సీహెచ్ ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఎల్లెంకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్లకు మరమ్మత్తులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట నుండి పాత గుట్టకు వెళ్ళు రోడ్డంతా గుంతలమయమైనందున రోడ్డుకు గతంలో ఎన్ని సార్లు మరమ్మత్తులు చేసిన మట్టి మరమ్మతులు నిలువలేదని కావున బుధవారం రోజు గౌరవ ఆలేరు %మీూా% ప్రభుత్వ విప్,శ్రీ బీర్ల ఐలయ్య గారి సూచనల మేరకు అన్ని గుంతలలో కూడా సీసీ ప్యాచులు పోయడం మరియు పద్మశాలి సత్రం ముందు సిసి వేయడం మొదలు పెట్టిన యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ గారు మరియు మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి గారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న బబ్బూరి శ్రీధర్ గౌడ్,బిట్టు హరీష్, ఆకవరం సాయి,నరసింహ, పాత గుట్టకు నడుపు టంగా కార్మికులు,దాతార్పల్లి గొల్ల గుడిసెలు నడుపు ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణానికి చెందిన కొంత మంది లబ్ధిదారులు ఇటీవల సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయినా సీఎం సహాయ నిధి చెక్కులను బుదవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు మాజీ మిర్యాల వెంకన్న, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్, సాగర్, మర్నెని గ్రేగోరి, ఈద పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో ప్రజావాణి

## మండల అభివృద్ధి అధికారి సి.సుజాత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామస్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి మండల అభివృద్ధి అధికారి సి.సుజాత అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి గురువారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కమిటీలు గ్రామ సమస్యలు వుంటే సాధ్యమైన వరకు అక్కడికక్కడే పరిష్కారం అవుతాయన్నారు. పెద్ద సమస్య ఉంటే మండలానికి పంపియాలని ప్రజలకు సూచించారు.

# స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో సఫలీకృతమయ్యారు

## ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో సఫలీకృతమయ్యారని ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐదు సంవత్సరాల ముగింపు పాలనలో భాగంగా వీడ్కోలు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో, గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా విద్యుత్తు డ్రైనేజీ సిసి రోడ్లను అత్యధిక వేసినట్లు తెలిపారు. గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులు తెలుసుకొని అధికారుల ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ఎంపీపీని ఎంపీటీసీలను పలువురు నాయకులు అధికారులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, తాసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, ఎంఈఓ బోయిన్ లింగయ్య, వివిధ పార్టీ నాయకులు తాటికొండ సీతయ్య ఓరుగంటి సత్యనారాయణ, ఎంపీటీసీలు కేతిరెడ్డి లతా రెడ్డి, చెరుకు సృజన పరమేష్, మట్టపల్లి కవిత, మడ్డి నాగలక్ష్మి, వంటల క్రిష్ణ, నరేష్ ఎలైజర్,



# ఘనంగా ఎమ్మెల్యే బాలునాయక్ పుట్టినరోజు వేడుకలు

## గజమాలతో సత్కరించిన కార్యకర్తలు

## చింతపల్లి ఎక్స్ రోడ్‌లో రక్తదాన శిబిరం





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. చింతపల్లి ఎక్స్ రోడ్‌లో కేకు కట్ చేసి,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఎమ్మెల్యేనీ శాలువాతో సన్మానించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రశంసా పత్రం అందజేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. తన పుట్టినరోజు వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించినందుకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గోడకండ్ల గ్రామపంచాయతీ, మాల్ వెంకటేశ్వర్ నగర్ ప్రభుత్వ దావకానాలో చెట్లు నాటి, వృద్ధులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగిరేకుల గోవర్ధన్, మండల అధ్యక్షుడు నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు ఉన్నారు.

**చింతపల్లి :** దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పుట్టినరోజు సందర్భంగా



ప్రభుత్వ దావకానలో కాంగ్రెస్ శ్రేణులు చెట్లు నాటారు. దావఖానాలో ఉన్న పేషంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, భాస్కర్, నాగేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, డాక్టర్. వంశీ, ఆసుపత్రి సిబ్బంది చారి, పార్టీ శ్రేణులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా మండల కమిటీ ఎన్నిక

మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా మండల కమిటీ సమావేశం బుదవారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా దళితమోర్చ మునుగోడు మండల అధ్యక్షులు పందుల యాదయ్య ఆధ్వర్యంలో దళితమోర్చా పూర్తి స్థాయి మండల కమిటీని నియమించారు. దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులుగా బుడుగపాక రవి, పేరుమాల్ల శ్రీరామ్, అద్దంకి సైదులు, గాదే హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శులుగా పందుల నరేష్, వడ్డేపల్లి శంకర్ ,మండల కార్యదర్శులుగా బొంతల కృష్ణయ్య, దొడ్డి నరసింహ, బొలుగూరి గిరి, దండు స్వామి, మండల కోశాధికారిగా దొర గణేష్ సోషల్ మీడియా కన్వీనర్ గా కొక శ్రీకాంత్ తో పాటు మండల అధికార ప్రతినిధులుగా ఇద్దరు మండల కార్యవర్గ సభ్యులుగా 8 మందిని నియమించారు. బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ కుమార్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# అలుగుబెల్లి వెంకట నరసయ్య ఆశయ సాధనకై కృషి చేయాలి




నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట యోధుడు, రైతుకూలీ సంఘం వ్యవస్థాపక సభ్యులు, సిపిఐ (ఎంబిఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ అలుగుబెల్లి వెంకట నరసయ్య 3వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో కామ్రేడ్ గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు పాల్గొని మాట్లాడుతూ అలుగుబెల్లి హైదరాబాద్ సంస్థానంలో నైజాం నిరంకుషత్వ పాలనకు,దొరల భూస్వాముల వెట్టి చాకిరి, శిస్తులకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి అనే లక్ష్యంతో పోరాటం చేసి పేద ప్రజలకు భూములు పంచిపెట్టిన చరిత్ర అలుగుబెల్లిదని కొనియాడారు. రజాకార్, యూనియన్ సైన్యాల, స్థానిక పెత్తందారుల,గుండాల దాడులన్నిటిని ఈ ప్రాంతంలో ఎదుర్కొని పోరాట యోధుడిగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, బత్తుల సురేష్, బత్తుల సుధాకర్, పచ్చిపాల లింగయ్య, పివైఎల్ మండల నాయకులు ఉప్పుల మని కుమర్, యలమకంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన వేమిరెడ్డి జితేందర్ రెడ్డి



మునుగోడు, మేజర్ న్యూస్ : మండలంలోని చల్మెడ గ్రామం లో నూతనంగా మంజూరు అయిన ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి బుదవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు. అనంతరం పిఎసిఎస్ డైరెక్టర్ కొంక జ్యోతి శ్రీనివాస్ తో కలిసి రిబ్బన్ కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రేషన్ షాపు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ ఎంపళ్ళ మహేష్, కొంకా శంకర్, బి.లాలయ్య, పగిల్ల శ్రీరాములు, నందిపాటి యాదయ్య, జి.అంజయ్య, గంట్ల వెంకటరెడ్డి, జి.పరమేశ్, కర్నాటి రామకృష్ణ, రమేష్, వెంకటేష్, రాజు యాదవ్, పగిల్ల యాదయ్య ,పగిల్లా చంద్రయ్య, పగిల్లా శ్రీరాములు, లలిత, ఆశా వర్కర్ జ్యోతి, నరసింహ శ్రీరాములు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనంను ప్రారంబించిన జెడ్‌పిటిసి బీరు మల్లయ్య

భువనగిరి మేజర్‌న్యూస్ః ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు సామల వెంకటేశ్ నిధుల నుండి ఆనంతారంలో నిర్మించిన పాఠశాల భవనంను బుదవారం జెడ్‌పిటిసి బీరు మల్లయ్య చేతుల మీదగా ప్రారంబించారు. ఈ భవనంను సుమారు 12లక్షలతో నిర్మించారు. ఇందులో ఫ్యాన్లు,లైట్లు మరియు మౌళిక వసతులను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమములో వైస్ ఎంపిపి ఏనుగు సంజీవ రెడ్డి,ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సామల వెంకటేశ్,చిన్నం మల్లిఖార్జున్,సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,అనంతారం గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షులు బొట్టు మల్లేశం తదితరులు పాల్గోన్నారు.

# రైతులకు అవసరమైన అన్ని సేవలు అందించాలి

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ డిసిసిబి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుదవారం కుంభం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం శ్రీనివాస్ రెడ్డిని పూల మాల శాలువాతో సన్మానించి శుభాకంక్షలు తెలిపారు. బ్యాంకు ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలు అందించాలని కోరారు. అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# గుండ్లోరిగూడెం రేషన్ లబ్ధిదారుల కష్టాలు తొలగినాయి

**- తహసీల్దార్‌తో కలిసి నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన నారబోయిన రవి ముదిరాజ్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుండ్లోరిగూడెం రేషన్ లబ్ధిదారుల కష్టాలు తొలగినాయి ఆని నారబోయిన రవి ముదిరాజ్ అన్నారు. బుదవారం గుండ్లోరిగూడెం గ్రామంలో నూతనంగా మంజూరు అయిన రేషన్ షాప్‌ను మునుగోడు తహసిల్దార్ ఏం.నరేందర్‌తో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించినారు. అనంతరం షాప్ డీలర్ దొడ్డి సంతోష లబ్ధి దారులకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నెలపట్ల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నా రెడ్డి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఉడుత సైదులు, జంగిలి నాగరాజు, వనం యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, బండారు మల్లేశం, సింగం నరసింహ, బొల్లం మహేష్, కట్టెకుంట్ల నరేష్, మహేష్, నవీన్, వరకాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేశావ్యాప్తంగా విద్యాసంస్దల బంద్‌ను విజయవంతం చేయండి

**- ఎస్ఎఫ్ఐ**

భువనగిరి మేజర్‌న్యూస్ః దేశ విద్యా వ్యవస్దను అబాసుపాలు చేస్తున్న మోదీకి వ్యతిరేఖంగా ఈనెల 4వ తేదిన దేశ వ్యాప్తంగా విద్యాసంస్దల బంద్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ చేస్తున్నట్టు జిల్లా కార్యదర్శి లివుడియా రాజు పిలుపునిచ్చారు. విద్యార్ది యువజన సంఘాల ఐక్యకార్యచరణ రమీటి ఆద్వర్యంలో ఇచ్చిన పిలుపులో




భాగంగా బుదవారం భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో పాల్గోని మాటలాడుతు ఇటివల జరిగిన నీట్ స్కాంపై పూర్తి విచారణ జరపాలని,నెట్ రద్దు చేయడం ద్వార నష్టపోయిన అభ్యర్దులకు నష్టపరిహారం ఇవ్వాలని,దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలని,ప్రైవేట్ మరియు కార్పోరేట్ ఫీజుల నియంత్రణ చేయాలని,నూతన విద్యా విదానంను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అందుకు నిరసనగా కెజీ నుండి పీజీ వరకు విద్యా సంస్దల బంద్‌ను నిర్వహిస్తున్నామని తెల్పారు. మన రాష్ట్రంలో కూడ నీటి లీకేజి వలన విద్యార్దుల ర్యాంకులు మారి గందరగోళంగా మారినాయని తెల్పారు. ఫీజుల దందాను నియంత్రించి, విద్యా వ్యాపారాన్ని ఆరికట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు చింతల శివ,జిల్లా సభయ కార్యదర్శి ఈర్ల రాహుల్,జిల్లా కమీటి సభ్యులు ఉదయ్,కార్తీక్,సతీష్,వరుణ్ తదితరులు పాల్గోన్నారు.

# బస్ షెల్టర్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి మండల పరిదిలోని కూనూరు గ్రామములో ఇటివల నూతనంగా ప్రయాణికుల కోసం నిర్మించిన బస్ షెల్టర్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతుల మీదగా ప్రారంబించారు. ఈ కార్యక్రమములో పలువురు ప్రజా ప్రతినిధులు,గ్రామస్దులు పాల్గోన్నారు.

# చింతకింద వాసుదేవ్ ప్రథమ వర్ధంతిలో పాల్గోన్న షానూర్



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండల అధ్యక్షులు చింతకింద వెంకటేశ్వర్లు తండ్రి చింతకింద వాసుదేవ్ ప్రథమ వర్దంతిని అయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్బంగా టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబ పాల్గోన్ని వారి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ కార్యక్రమములో ఆలేరు మండల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రవణ్,సీనియర్ పాత్రికేయులు కొడారి వెంకటేశ్,కందోజు నరసింహ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా వీడ్కోలు సన్మానం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బుధవారము ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో వారిని మండల పరిధిలోని జలాల్పురం గ్రామానికి చెందిన యువ నాయకుడు గోరంటి ప్రదీప్ రెడ్డి గజమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# వినయ్ క్రికెట్ అకాడమిని ప్రారంబించిన ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఊల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెల్పారు. ఈ సందర్బంగా రాయగిరి లో నెలకోల్పిన వినయ్ క్రికెట్ అకాడమిని మ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్బంగ మాటలాడుతు విద్యార్థులు,యువకులు చదువుతో పాటు క్రీడలలో నైపుణ్య అలవరుచుకోవాలని కోరారు. వినయ్ క్రికెట్ అకాడమిని నెలకోల్పిన యాజమాన్యంనకు అభినందనలు తెల్పారు. ఈ అకాడమి ద్వార రాబోయో రోజులలో మంచి క్రికెట్ క్రిడాకారులు తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,పడిగెల ప్రదీప్,యువజన కాంగ్రేస్ భువనగిరి అసేంబ్లీ అధ్యక్షులు అవెస్ చీస్తీ,నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్,మండల కాంగ్రేస్ ఉపాధ్యక్షులు స్వామి తదితరులు పాల్గోన్నారు.

# జూలై-7వ తేదిన ఇందిరా పార్క్ వద్ద దీక్ష

### - చిలుకమారి గణేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఎస్సీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండ జాప్యం చేస్తు మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగా ఆద్వర్యంలో ఈనెల 7వ తేదిన హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపడుతున్న దీక్షను జయప్రదం చేయాలని కోరారు. గణేష్, వెంకటేశ్ అందుకు సంబందిచిన కరపత్రంను భువనగిరి పట్టణంలోని డా॥బిఆర్ అంబెద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతు అన్ని ప్రభుత్వాలను గత 30 సంవత్సరాలుగా నమ్మి మాదిగా జాతి పోసపోతుందని అన్నారు.

# మహిళా ద్రోహి కాంగ్రేస్ ప్రభుత్వం

### - మాధురి చంద్ర

భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ఃఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ మహిళలకు ఎన్నో హామీలను ఇచ్చి అదికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండ రోజుకో కొత్త కథ చెప్పుతు కాలయాపన చేస్తున్నారని కోరుతు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యలయంలో ని ఇచ్చార్జ్ నాగేశ్వరావుకు వినపత్రంను ఇచ్చారు. ఈ సందర్బంగా



మాటలాడుతు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ మహిళలకు ప్రతి నెల రూ॥2500లు ఇస్తామని,నవ వధువుకు ఒక అ,తుల బంగారం,కాలేజీ కి పోయే విద్యార్థినిలకు స్కూటీ అని చేప్పి నేటికి ఏ ఒక్క హమిని కూడ అమలు చేయడంలేదని అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకురాలు సుమిత్ర,జిల్లా కార్యదర్శి వైజయంతి,లక్ష్మి,శ్రావణి,అర్చన,మాధవి,రేఖ,నూనె మాధవి,రమ పాల్గోన్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఏఐటీయూసీ జెండా

### - బందారపు వెంకటేశం



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతు వారి సమస్యలను పరిష్కరించేది కేవలం ఏఐటీయూసీ మాత్రమేనని ఆటో మరి యు ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బందారపు వెంకటేశం అన్నారు. ఈ సందర్బంగా బుదవారం శ్రీ స్వర్ణగిరి నూతన దేవాలయం వద్ద ఏఐటీయూసీ ఆద్వర్యంలో నూతన జెండా దిమ్మోను ప్రారంబించారు. ఈ సందర్బంగా వెంకటేశం మాటలాడుతు నూతనంగా వెలసిన శ్రీ స్వర్ణగిరి దేవాలయంనకు భక్తులు రోజో రోజుకు అధికమౌతుండడంతో ,ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పాడుతున్న సందర్బంగా ఎల్లమ్మ గుడి నుండి పెద్ద చెరువు కట్ట వరకు మరియు శ్రీ స్వర్ణగిరి కి పోవు మార్గం నుండి బోమ్మాయిపల్లికి పోవు మార్గం వరకు సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని,అవసరమైన దగ్గర డివైడర్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఎన్నికల ముందు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో ఆటో జీవనోపాధి కల్గిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అందుకు ప్రతి ఆటోకు రూ॥10వేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో గోద శ్రీరామలు,యానాల దామోదర్‌రెడ్డి,తిరుమలేష్,గోరేటి రాములు,ఎండి ఇమ్రాన్,సామల శోభన్ బాబు తదితరులు పాల్గోన్నారు.

# సీతానగర్ కాలనీలో శుబ్రం చేయిస్తున్న వార్డు కౌన్సిలర్




భువనగిరి మేజర్‌న్యూస్ఃవర్షాకాలం రావడంతో, వర్షాలు పడుతుండడంతో ప్రజలకు ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండ ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 8వ వార్డు వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి మున్సిపాల్ సిబ్బందితో వార్డులోని సీతానగర్ కాలనీలో ఉన్న మురి కాలువలను, చెత్తా చెదారంను శుబ్రం చేయించినారు. ఈ సందర్బంగా మాటలాడుతు తన వార్డులోని ప్రజలకు వర్షాకాలం వచ్చిన సందర్బంగా ఎలాంటి రోగాలు రాకుండ కాలనీలో పెరుకుపోయిన చెత్త, చెదారంను శుభ్రం చేయిస్తున్నట్టు తెల్పారు.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో గొంగిడి మహేందర్‌రెడ్డి

భువనగిరి (మూటకొండూర్)మేజర్‌న్యూస్ఃమండల యంపిపి,జెడ్‌పిటిసి,వివిధ గ్రామాల యంపిటిసిల పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనం మండల పరిదిలోని మహాలక్ష్మి గార్డెన్‌లో ఘనంగా జరిగినది. ఈ ఆత్మీయ సమావేశంనుకు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ,సుధగాని హరిశంకర్ గౌడ్ పాల్గోన్నారు. ఈ సందర్బంగా మాటలాడుతు గత 5 సంవత్సరాలుగా మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని తెల్పారు. ఎన్నో అబివృద్ధి పనులను నిర్వహించారు అని తెల్పారు. వీరు చేసిన కృషి వెలకట్టలేనిది అని కొనియాడినారు. ప్రజాప్రతినిదులు కాబట్టి విరమణ తీసుకున్న కూడ ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల కొరకు పాటుపడాలని అన్నారు. ఈ



కార్యక్రమములో యంపిపి ఇందిరా సత్యనారాయణరెడ్డి,జెడ్‌పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి,వైస్ ఎంపిపి ఇల్లందు మల్లేశ్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి,తదితరులు పాల్గోన్నారు.

# హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీ నేటికి అబివృద్ధికి నోచుకోలేదు

### - మాయ కృష్ణ



భువనగిరి మేజర్‌న్యూస్ఃగత 15 సంవత్సరాల క్రితం హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు జరిగినప్పటికి అబివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చంధనంగా ఉన్నదని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు పోరుబాటలో భాగంగా కాలనీని సందర్శించినప్పుడు నేటికి ఎలాంటి మౌళిక వసతులు గత ప్రభుత్వం గాని నేటి కాంగ్రేస్ ప్రభుత్వం గాని కల్పించడంలేదని అన్నారు.కాలనీలో నీటికి నేటికి కూడ 20రూపాయాలు పెట్టి కొంట్టున్నామని ప్రజలు తెల్పుతున్నారని తెల్పారు. డ్రైనేజీ వ్యవస్ద అస్తవ్యస్తంగా ఉన్నదని,ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశాలు మెండుగా ఉన్నాయని,సంబందిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నీటికి వాటర్ ట్యాంక్ ఉన్న నిరుపయోగం ఉన్నదని,దానిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమములో నాయకులు ఎల్లయ్య,అంజయ్య,చింతల శివ,ఈర్ల రాహుల్,కాలనీ వాసులు పాల్గోన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది.

# ప్రభుత్వ ఆస్పత్రుల కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలి

**▶▶ జీవో నెంబర్ 60ని సక్రమంగా అమలు చేయాలి ▶▶ కార్మిక చట్టాలనీ పాటించాలి ▶▶ ఏఐటీయూసీ డిమాండ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రావలసిన జీతాలు సక్రమంగా చెల్లించకుండా జీవో నెంబర్ 60 నీ టెండర్ షెడ్యూల్లో పెట్టడం, కాంట్రాక్ట్ కార్మిక చట్టాలను సైతం అమలు చేయకుండా కార్మికుల్ని శ్రమదోపిడికి గురి చేయుచున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ ,ప్రధాన కార్యదర్శి ఎం నరసింహాలు విమర్శించారు. బుధవారం కోఠీ లోని డిఎంఈ కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయుచున్న శానిటేషన్, పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కాంట్రాక్టర్ల కింద దాదాపు 20 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, 2022లో టెండర్ పిలిచినటువంటి సందర్భంలో వారికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 13,600 జీతం రావాల్సి ఉండదని వారు తెలియజేశారు.కానీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ ఆసుపత్రిలో కూడా ఈ జీతాలు అమలు కావటం లేదని చెప్పారు. అధికారులు టెండర్ లో జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లిస్తున్నట్లు పొందుపరిచి ,దానిని అమలు చేయకుండా వేరొక సర్క్యులర్ తీసుకురావడం ద్వారా కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు వివరించారు.

ఆ సర్క్యులర్ ప్రకారం కూడా రూ 12 వేల జీతం రావలసి ఉన్నప్పటికీ, అది కూడా వారికి చెల్లించటం లేదని, అన్ని విధాలుగా కాంట్రాక్టు కార్మికుల్ని కాంట్రాక్టర్లు యజమానులు దోచుకుంటున్నారని వారు విమర్శించారు, గాంధీ, ఉస్మానియా ,నీలోఫర్ లాంటి పెద్ద ఆసుపత్రుల్లో పడకలకు సరిపడా కార్మికుల్ని నియమించకుండా తక్కువ మంది కార్మికులతో పని చేయించుకుంటూ పని భారాన్ని పెంచుతున్నారని వారు అన్నారు.

టీవీ విపి ఆసుపత్రుల్లో స్థానిక డిసిహెచ్ఎస్లు కాంట్రాక్టర్లతో మీలాఖత్ అయ్యి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ కనీస వేతనాలు సైతం అమలు చేయకుండా పనిచేయించుకుంటున్నారని అలాంటి వారిపై కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ కు మెమోరండం అందజేయడం జరిగింది.కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు ,నాలుగు జాతీయ సెలవులు 16 ఆర్జిత సెలవులు మొత్తం 23 సెలవులు ఇవ్వాల్సి ఉన్న వాటిని సైతం ఇవ్వకుండా అన్యాయంగా వ్యవహరిస్తున్నారని వారు తెలియజేశారు.కార్మికులకు 3200 పిఎఫ్ జమ చేయాల్సి ఉండగా కేవలం 1500 మాత్రమే పిఎఫ్ జమ చేస్తూ పీఎఫ్ డబ్బులు సైతం కాంట్రాక్టర్లు తింటున్నారని వారుఅధికారులకు తెలియజేశారు.

సమస్యలు పరిష్కారం కాకుంటే రానున్న రోజుల్లో సమ్మెకు సైతం వెళ్లనున్నట్లు వారి సందర్భంగా హెచ్చరించారు.అనంతరం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, టీవీ విపి కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు,

ఈ కార్యక్రమంలోఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఓమయ్య,ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తోటా రామాంజనేయులు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఎం లక్ష్మీబాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, రాష్ట్ర కార్యదర్శులు పి సురేష్, ఎస్ కిష్టమ్మ, ఏఐటీసీ నాయకులు సిర్రా దేవేందర్,వినోద,తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు నియంత పరిపాలన చేసిన కెసిఆర్

**▶▶ మళ్లీ అధికారానికి వచ్చే ప్రసక్తే లేదు ▶▶ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఎక్కడ నెగ్గాలో... ఎక్కడ తగ్గాలో... ఎక్కడ ఒదిగి ఉండాలో తెలిసిన నాయకుడు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ప్రధాన కార్యదర్శి కైలాష్ నేత, స్పోక్స్ పర్సన్ శ్రీకాంత్ యాదవ్, సెక్రటరీ అల్లం భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ ఫార్మ్ హౌస్ లో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని, 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ ఆరు నెలల పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారు అని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మళ్ళీ 15 ఏండ్లు అధికారం మాదే అని కేసీఆర్ పగటి కలలు కంటున్నాడని, 15 ఏండ్లు కాదు దేవుడు దిగి వచ్చిన మళ్ళీ కేసీఆర్ అధికారం లోకి రాడని అన్నారు. ఏమి చూసి మళ్ళీ మీకు అధికారం ఇవ్వాలి, నాలుగు కోట్ల మంది ప్రజలు ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని మీకు అధికారం ఇవ్వాలా, ఏడు లక్షల కోట్లు అప్పులు చేశారని మీకు అధికారం ఇవ్వాలా లేక ఫోన్ ట్యాపింగ్ చేశారని మీకు అధికారం ఇవ్వాలా అని కేసీఆర్ ని ప్రశ్నించారు. పామ్ హౌస్ లో పడుకోని మాట్లాడితే సరిపోదని, కేసీఆర్ తమ ఎమ్మెల్యేలను చేజారి పోకుండా ఉండటానికి ఎత్తు గడ వేస్తున్నాడని అన్నారు. అన్ని వ్యవస్థలను బ్రష్టు పట్టించింది, రాష్ట్రాన్ని డ్రగ్స్ రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని విమర్శించారు. వారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎవ్వరు మిగలరు అందరూ కాంగ్రెస్ లోకి వస్తారని, తెలంగాణ లో బీఆర్ ఎస్ పార్టీ ది ముగిసిన అధ్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం దిశగా ముందుకు వెళుతున్నారని, ఆరు నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదేనని అన్నారు.

# శాస్త్ర, సాంకేతికతను అందిపుచ్చుకోవాలంటే సైన్స్ పుస్తకాలు చదవాలి





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో " వర్క్ షాప్ ఎక్స్పో-2024 " బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ ప్రొ. ఎం. కుమార్, కాలేజ్ ఆఫ్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ప్రొ. డి కరుణాసాగర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలలో రోబోటిక్ టెక్నాలజీ, సెక్యూరిటీ డిటెక్టర్స్, రీఛార్జిబుల్ మిషన్స్, స్మార్ట్ డస్ట్ బీన్స్, సైబర్ సెక్యూరిటీ మొదలగు నమూనాలు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎం . కుమార్ గారు మాట్లాడుతూ... విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను సాధించాలని, అనేక రకాలైన వస్తు సేవలను ఉత్పత్తి చేయాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ తదితర రంగాలు ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు ఆసక్తి కలిగి అనేక రకాలైన సైన్స్ పుస్తకాలను చదవాలని మరియు రీసెర్చ్ ఆర్టికల్స్ను అధ్యయనం చేయాలని కోరారు. విద్యార్థులు తాము నేర్చుకున్న జ్ఞానం సమాజానికి ఉపయోగపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ఎక్స్పో కు మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు చెందిన డాక్టర్ కె రాజేష్ కన్వీనర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ మెంబర్స్ ప్రదీప్ రెడ్డ, రాకేష్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ ప్రొ. ఏ వినయ్ బాబు, , ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక , డైరెక్టర్స్ డాక్టర్ వి అనురాధ, డాక్టర్ ఏ కనకదుర్గ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్,
పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన ఆరు పథకాలు వెంటనే అమలు చేయాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది.బుధవారం బిజెపి మహిళా మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సైదాబాద్ మండల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎస్ సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ ఎనిమిది నెలలు పూర్తయింది. కానీ ఇప్పటివరకు మహిళలకు ఇచ్చిన ఆరు పథకాలను హామీలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని మహిళలను ఎన్నో హామీలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గద్దె ఎక్కగానే మహిళలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి

**▶▶ సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాం**

**▶▶ వామపక్ష యువజన,విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సంయుక్త డిమాండ్**



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన స్పందించి, పరిష్కరించాలని, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వామపక్ష యువజన, విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ప్రకటించింది.బుధవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విద్యార్థి, యువజన సంఘాల నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇబ్బందులు రాకుండా, ఉద్యోగాలను భర్తీ చేస్తామని స్పష్టంగా హామీ ఇచ్చారు. నేడు రాష్ట్రంలో నిరుద్యోగులు అనేక రకాలుగా సమస్యలతో సతమత మవుతునారని ఆవేదన వ్యక్తంచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను అనుసరిస్తే అదే పరిస్థితి నేడు కాంగ్రెస్ కు కూడా వస్తుందని వారు హెచ్చరించారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని, వారి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మీడియా సాక్షిగా పరిష్కరించే హామీని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రింది డిమాండ్ల సాధనకు ఐక్యకార్యాచరణ సమితి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.డీఎస్సీ పరీక్షా గడువును కనీసం 45 రోజులు వాయిదా వేయాలి,టెట్ను నార్మలైజేషన్ చేయాలి, తక్షణమే నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి,గురుకుల అభ్యర్థులకు సత్వరమే న్యాయం చేయాలి,గ్రూప్1 పోస్టుల 1: 50 పై ప్రభుత్వం పునాలోచించాలి, గ్రూప్స్ పోటీ పరీక్షల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తూ నిరుగ్యోగలకు న్యాయం చేయాలి,ఖాళీలపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నేతలు కల్లూరు ధర్మేంద్ర (ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కోటా రమేష్, ఆనగంటి వెంకటేష్ (డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి), కె.ఎస్. ప్రదీప్ (పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు) మమత (ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి), గ్యారా నరేష్ (ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి), పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్,(పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి) పి. మహేష్ (పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు)పి.డి.ఎస్.యు యూనివర్సిటీల జాతీయ కో ఆర్డినేటర్ ఎస్. నాగేశ్వర రావు, పి.డి.ఎస్.యు రాష్ట్రనాయకులు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్, ఏ.ఐ.వై ఎఫ్ నాయకులు అనిల్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. అమర్ నాథ్ లోని స్ఫటిక శివలింగాన్ని హైదరాబాద్ వాసులు మంగళవారం దర్శనం చేసుకున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలు చర్లపల్లి,కమలానగర్,జమ్మిగడ్డ, హెచ్ బి కాలనీ, ఘట్కేసర్,ఉప్పుగూడలకు చెందిన సుదర్శన్,రుద్రగోని వెంకటేష్ గౌడ్,ఎస్ ఎం ఆర్ రాజేష్,నర్సింహ,గణేష్,కిరణ్ గౌడ్, లంబ శ్రీనివాస్,విజయ్ రామ్,చంద్రశేఖర్, భాస్కర్ లు దర్శనం చేసుకున్నారు అమర్ నాథ్ లో మంచు లింగాన్ని ఆరవసారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

సూర్య



# అంకితభావంతో పనిచేసినప్పుడే మంచి గుర్తింపు

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- ఘనంగా ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలకు వీడ్కోలు

## వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి











భూదాన్పోచంపల్లి, మేజర్న్యూస్ : ప్రజాక్షేత్రంలో అంకితభావంతో పనిచేసినప్పుడే ఏ నాయకుడికైనా మంచి గుర్తింపు వస్తుంది అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. వీడ్కోలు సమావేశానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఎంపీటీసీలు చిల్లర జంగయ్య, బందారపు సుమలత లక్ష్మణ్, రావుల శ్రీదేవి శేఖర్ రెడ్డి, చిలుక బుచ్చయ్య, మొగలిపాక యాదగిరి, బొచ్చు శంకరమ్మ కిష్టయ్యలకు ఘనంగా శాలువాలతో పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపీడీవో భాస్కర్ గౌడ్, తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, అందెల లింగం యాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,అమరేందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే పై పెత్తందార్ల కుట్రలతో నిరసన తెలుపడం సిగ్గుచేటు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నకిరేకంటి మధు

నూతనకల్, మేజర్న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ పై అగ్రకుల పెత్తందార్ల కుట్రలకు దగాపడి నమ్ముకున్న సొంత పార్టీ వాళ్లే ఎమ్మెల్యే పై నిరసనలు తెలపడం దారుణమని,దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నకిరికంటి మధు మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యేగా మందుల సామేల్ ను 52 వేల మెజార్టీతో గెలిపించిన చరిత్ర తుంగతుర్తి గడ్డకు ఉన్నదని అన్నారు.ఎంపీ ఎన్నికల్లో సైతం చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యే సామేల్ అహర్నిశలు కృషి చేసి 70 వేల మెజారిటీ తీసుకువచ్చారని తెలిపారు.దీనితో సామేలుకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కావాలని మండలాల్లోని కొంతమంది పెత్తందారులు, భూస్వాముల, నాయకుల మాయమాటల్లో పడి దళిత ఎమ్మెల్యే పై నిరసన తెలపడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమని, నాయకుల రాకపోకలు సహజమని కాంగ్రెస్ పార్టీ దృష్టిలో అందరూ సమానులేనని కావాలని కొంతమంది స్వార్థ నాయకులు తమ ప్రయోజనాల కోసం దళిత ఎమ్మెల్యే పై విమర్శలు చేయడానికి పూనుకోవడం సరికాదని ముందు ముందు ఇటువంటి చర్యలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు పొందడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మరికంటి రమేష్, నకిరేకంటి రవి, వెంకన్న, సంజీవ, శ్రీను, వెంకటేష్, జిల్లా బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చకిలం శ్రీనివాస్ వర్ధంతి




నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : నల్గొండ మాజీ, ఎంపీ దివంగత నేత చకిలం శ్రీనివాసరావు 28వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రామగిరిలోని శ్రీనివాసరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, చకిలం శ్రీనివాసరావు కుమారుడు చకిలం అనిల్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీకి ఘన సన్మానం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అమరనాయిని వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. పదవీ కాలం ముగిసిన సందర్భంగా సత్కరించారు. తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఇర్లా సీతారాంరెడ్డి, శేషు పాల్గొన్నారు.

# గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్ రెడ్డి

బీబీనగర్, మేజర్న్యూస్ ః మండలంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శ్రీయామ్ ల్యామ్ సహకారంతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని,దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు.పేద ప్రజల కోసం ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని అన్నారు.అసంపూర్తిగా ఉన్న పనులు క్షేత్రస్థాయిలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,జెడ్పీటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీలు గోళి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్,రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ జెడ్పీటీసీ సందిగారి బస్వయ్య,నాయకులు నెల్లుట్ల చంద్రవాస్,పంజాల వెంకటేష్ గౌడ్,పిట్టల శ్రీనివాస్, దండెం ప్రభాకర్,బెండె ప్రవీన్,సామల వేణు,టంటం రఘు,పంజాల శ్రీనివాస్ గౌడ్, నెల్లుట్ల సుధాకర్,పేరబోయిన బస్వరాజ్ యాదవ్,పొట్ట వెంకటేష్, ఎర్రబోతు నర్సింగ్ రావు,పంజాల లాలయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్, పొట్ట శరత్,పంజాల సదానంద్ గౌడ్,శ్రీయామ్ ల్యాబ్ ప్రతినిధులు శ్రీనివాస్ రావు,ప్రసాద్రాజ్.అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

